# నానో టెక్నాలజీతో అద్భుతాలు

- సమాజానికి ఉపయోగపడేలా పరిశోధనలు చేయాలి
- ఢిల్లీ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాంగోపాల్‌రావు



ప్రొఫెసర్ రాంగోపాల్‌రావును సన్మానిస్తున్న కిట్స్ కాలేజీ కోశాధికారి నారాయణ రెడ్డి

**భీమారం, జూలై11:** ప్రపంచవ్యాప్తంగా నానో టెక్నాలజీతో అద్భుతాలు సృష్టిస్తున్నారని ఢిల్లీ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ రాంగోపాల్‌రావు అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని భీమారం ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా టచ్, సెన్సార్‌లు వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారని అన్నారు. వాసన్ సెన్సార్‌లపై పరిశోధన చేసి ఎలక్ట్రానిక్ నోస్(e-ముక్కు), ఎలక్ట్రానిక్ డాగ్ (e-డాగ్)లను రూపకల్పన చేసి తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. వీటి ద్వారా పేలుడు పదార్థాలను పసిగట్టవచ్చన్నారు. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్, కోటిలోని చాట్‌బండార్ ప్రాంతాల్లో ఉగ్రవాదులు అమర్చిన పేలుళ్లు జరగకుండా ముందస్తు జాగ్రత పడవచ్చునన్నారు. సమాజానికి, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు అవసరమైన విధంగా పరిశోధనలు చేయాలన్నారు. పరిశోధనలు పేపర్లు వరకు ఉండే ప్రయోజనం ఉండదని, ప్రజలకు, సమాజానికి ఉపయోగాపడేలా చేయాలని సూచించారు. పరిశోధన, పారిశ్రామికీకరణ, టెక్నాలజీ రంగాల్లో వెనుకబడి ఉన్నామని అన్నారు. మన శరీరంలోని గుండె ధ్వని, నాడీకణాల స్పందన, ప్రొటీన్స్, చెడు కొలస్ట్రాల్, షుగర్ లాంటి వ్యాధులను ఇంట్లోనే పరీక్షించుకొనేందుకు యంత్ర పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఢిల్లీ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ రాంగోపాల్‌రావు కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో 1982-86 బ్యాచ్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం కిట్స్ కాలేజీ కోశాధికారి నారాయణ రెడ్డి, డైరెక్టర్ మనోహర్, పూర్వ విద్యార్థులు ఆకుల రజిత్‌కుమార్, శ్రీనివాస్‌రావు, అశోక్‌రెడ్డి, తదితరులు రాంగోపాల్ రావును సన్మానించారు.

Thu, 12 July 2018
epaper.ntnews.com/c/30283058

# కిట్స్ కళాశాలలో సెమినార్

**హసన్‌పర్తి, న్యూస్‌టుడే:** హసన్‌పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ కళాశాలలో 'బ్రిడ్జింగ్ అకాడమిక్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విత్ ప్రొడక్ట్ ఇన్నోవేషన్' అనే అంశంపై బుధవారం సాయంత్రం సెమినార్ నిర్వహించారు. ఈ సదస్సుకు ఐఐటీ దిల్లీ డైరెక్టర్, కిట్స్ కళాశాల పూర్వ విద్యార్థి ఆచార్య రాంగోపాల్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన శరీరంలోని జ్ఞానేంద్రియాలను సమతూగే సాంకేతిక సెన్సార్లను తయారు చేసేందుకు అనేక పరిశోధనలు జరుగుతున్నాయన్నారు వాసనను పసిగట్టే సెన్సార్‌కు సంబంధించిన పరిశోధనలు సాగుతున్నాయని, ఇందులో భాగంగానే స్నిపర్ డాగ్ మాదిరిగా ఇ-డాగ్ రూపకల్పన చేసినట్లు వివరించారు. మన దేశంలో పలు సమస్యలకు పరిష్కారం కనుగొనే దిశగా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధనలు పత్రాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. సైన్సు, ఇంజినీరింగ్ అనుసంధానంతో ఎన్నో అద్భుతమైన రూపకల్పనలు చేయవచ్చునన్నారు. ఈ సందర్భంగా తన సొంత గ్రామమైన కొల్లాపూర్ గురించి, కిట్స్ కళాశాలలో చదువుకున్న అనుభవాలను వెల్లడించారు. మొదట్లో ఐఐటీ ముంబయిలో పనిచేయగా, ప్రస్తుతం దిల్లీ ఐఐటీకి డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో నిర్వహించిన ఈ సదస్సుకు రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. కళాశాల కోశాధికారి నారాయణరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మనోహర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు, పూర్వ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అశోకరెడ్డి, కిట్స్ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు రజిత్ ఆకుల, అలుమ్ని లోకల్ ఛాప్టర్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.